సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న మండల వాసులు

బోథ్, జూన్ 20 : మండలంలోని పలు సమస్యలు పరిష్కరించాలని మండల వాసులు గురువారం హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. బోథ్ ఎక్స్ రోడ్డు నుంచి రోడ్డు నిర్మించాలని, బోథ్, పొచ్చెర నుంచి బోథ్ వరకు సెంట్రల్ లైటింగ్, పట్టణంలోని ముఖ్య మైన ప్రదేశాల్లో హైమస్ట్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలి పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బోథ్ వాసులు మెరుగు భోజన్న, కుర్మె మహేందర్, అడెపు కిరణ్, భీమా గంగమల్లు, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

జడ్పీ నిధులు మంజూరు

కుంటాల, జూన్, 20 : పెంచికల్‌పాడ్‌లోని శివాలయం రేకుల షెడ్డు కోసం జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ. 2 లక్షల రూపాయల ఉత్త ర్వుల కాపీని, పెంచికల్‌పాడ్ నుంచి తిమ్మాపూర్ వరకు గ్రావెల్ రోడ్డు మరమ్మతుకు మరో రూ. 2 లక్షల రూపాలయ ఉత్తర్వుల కాపీని గురు వారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జడ్పీ టీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్త పల్లి బుచ్చన్న, దిగంబర్ పటేల్, చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి

కుంటాల, జూన్, 20: కుంటాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఇప్పటి వరకు సమస్యలు పరిష్కరించలేదని మండల కాంగ్రెస్ నాయకుడు దొనికే వెంకటేష్ అన్నారు. గురువారం స్వగృహంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రిలో గల సమస్యల గురించి 2023 డిసెంబరులో మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్‌టె క్నిషియన్, హెల్త్ సూపర్‌వైజర్, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్ట్ తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సభ్యులు కోరా రు. ఆరు నెలలైనా అయినా కూడా ఎమ్మెల్యే రామారావు పటేల్ సమస్యలను పరిష్కరించలేదని ఆయన ఆరోపించారు. ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలను పరిష్కరించాలని లేని యెడల నిరసన దీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. సమా వేశంలో భోగ లక్ష్మణ్, శంకర్, కుమ్మరి రమేష్ ఉన్నారు.

యోగా దినోత్సవ ప్రదర్శన

బోథ్, జూన్ 20 : బోథ్‌లోని నాగభూషణం ఉన్నత పాఠశాలలో జాతీయ యోగా దినోత్సవాన్ని గురువారం ఒక రోజు ముందుగానే నిర్వహించారు. విద్యార్థులు యోగా ఆకారంలో కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యోగా ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కిశోర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత శివాజీ అడుగు జాడల్లో నడవాలి

ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

శివాజీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జూన్ 20 : యువత ఛత్రపతి శివాజీ మహరాజ్ అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో శివాజీ మహరాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శివాజీ సమితి అధ్యక్షుడు మెడిసెమ్మ రాజు, నాయకులు అంజుకుమార్ రెడ్డి, అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అరవింద్‌తో పాటు బీజేపీ నాయకులు తదితరులున్నారు.

జైలులో యువకులను పరామర్శించిన ఎమ్మెల్యే

ఇటీవల లక్ష్మణచాంద మండలంలో ఇరువర్గాలపై జరిగిన ఘట నలో జైలులో ఉన్న యువకులను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పరామ ర్శించారు. సంఘటనకు సంబంధించిన వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట రావుల రాంనాద్, అంజుకుమార్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, భూమయ్య తదితరులున్నారు.

ప్రజా పాలన దరఖాస్తులు షురూ..

ముథోల్, జూన్ 20 : మండల కేంద్రమైన ముథోల్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి అర్జీ దారులు అధిక సంఖ్యలో గురువారం బారులు తీరారు. ఇటీవలే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దరఖాస్తుల ప్రక్రియ తాత్కా లికంగా నిలిపివేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయానికి అర్జీదారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దీంతో ముఖ్యంగా గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ అందిం చాలంటూ వినతులు పెద్ద మొత్తంలో వస్తున్నాయని అధికారులు తెలిపారు.

నేడు నిర్మల్ మండల సర్వసభ్య సమావేశం

సోన్, జూన్ 20 : నిర్మల్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11.00 గంట లకు నిర్వహించడం జరుగుతోందని ఎంపీ డీవో గజానంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండలం లోని ఎంపీటీసీ సభ్య లు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు

నిర్మల్ చైన్‌గేట్: విద్యార్థికి మాత్రలు వేస్తున్న డీఎంహెచ్‌వో, డీఈవో

భైంసా : మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో ఇద్రిజ్

నులి పురుగుల నివారణే ధ్యేయం

- జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, డీఈవో డా రవీందర్‌రెడ్డి
- పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 20 : నులిపురుగుల నివారణే ధ్యేయం అని, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు 0 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్, డీఈవో డా. రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం సోఫినగర్ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యా ర్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. కార్య క్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, డిప్యూటి డీఎంహెచ్‌వో రాజేం దర్, ప్రిన్సిపాల్ గంగాశంకర్, ఇతర అధికారులు ఉన్నారు.

భైంసాలో

భైంసా, జూన్, 20 : పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో, సర్వేశ్వర పాఠశాలలో, తదితర పాఠశాలల్లో గురువారం నులి పురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిజ్ గౌరీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ మాత్రలు వేసుకోవడం వల్ల నట్టలు రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు. ఈయన వెంట డాక్టర్ మతీన్, కమలేష్, హెల్త్ అసిస్టెంట్‌లు, నరేష్, అజయ్ ఉన్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, జూన్ 20 : మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జడ్పీటీసీ ఆర్కా పుష్పలత జాతీయ నులి పురు గుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా ర్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు శ్రీకాంత్, పాఠశాల కమిటీ చైర్మన్ మనీషాబాయి, ప్రధానోపాధ్యాయులు రామోహన్, వైద్య సిబ్బందిలు జ్యోతి, శ్రీనివాస్, పద్మా, లక్ష్మి, రమేష్ ఉన్నారు.

ఖానాపూర్ టౌన్‌లో

ఖానాపూర్ టౌన్, జూన్ 20 : జాతీయ నులిపురుగుల దినో త్సవం సందర్భంగా గురువారం ఇంద్రనగర్ కాలనీలో ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కౌన్సిలర్ పరిమి లత, డాక్టర్ శివ, అంగనవాడీ , ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం, జూన్ 20 : మండలంలోని రాజుర మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులిపు రుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. పాఠశాలలో చదు వుతున్న 160 మంది విద్యార్థులకు ఈ మాత్రలు పంపిణీ చేసి నట్లు ప్రధానోపాధ్యాయులు బీ. సురేశ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గోదావరి, ఆశా వర్కర్లు శ్రీలత, మమత, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్‌లో..

జైనథ్, జూన్ 20 : నులి పురుగుల నివారణ కోసం పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు వేయించాలని డాక్టర్ నయనత అన్నారు. మండలకేంద్రంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్బెండాజోల్ మాత్రలు వేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జావిద్, హెచ్ఎస్ వేణు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. మండలంలోని గిమ్మ పీహెచ్‌సీ పరిధిలోని అన్ని పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుచల మాత్రలు అందించారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్, జూన్ 20 : మండలంలోని న్యూ లోలం, దిలావర్‌పూర్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ స్వాతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యామ్‌కు మార్, ఎంపీడీవో అరుణరాణి, కస్తూర్బాగాంధీ కళా శాల ప్రిన్సిపాల్ అపర్ణ, పంచాయతీ ఈవో చంద్రశేఖర్, శ్రావ న్‌కు మార్, అంగ న్‌వాడీ టీచర్లు ఉన్నారు.

బోథ్‌లో..

బోథ్, జూన్ 20 : సోనాల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.

తాంసిలో..

తాంసి, జూన్ 20 : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల వైద్యాధికారి శ్రావ్య వాణి నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధి కారి శ్రీకాంత్, పీఈటీ శ్రీనివాస్ ఉన్నారు.

తాంసి(భీంపూర్), జూన్ 20 : భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో పిల్లలకు వైద్యాధికారి నిఖిల్ రాజు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు బీ గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీలు సాహితి, మా యా వతి, సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి ఉన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, జూన్ 20 : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో వైద్యాధికారి రాంబాబు విద్యార్థులకు మాత్రలు వేశారు. ఇక్కడ ఆరోగ్య పర్యవేక్షుడు చౌహాణ్ చరణ్ దాశ్, హెచ్ఎం చంద్రకళ, వైద్యసిబ్బంది శీల ఉన్నారు.

గాదిగూడలో..

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాల, మారేగావ్ గ్రామంలోని పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను గాదిగూడ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వేశారు. ఇక్కడ హెచ్‌ఈవో పవార్ రవీందర్,హెచ్ఏ బాపు రావ్,ఆశా కార్యకర్త అంజూబాయి ఉన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, జూన్ 20 : నేరడిగొండలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యుడు సద్దాం పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, జూన్ 20 : మండలంలోని సాకెర గ్రామంలో జడ్పీసీఈవో గోవింద్ నులిపురుగుల నివారణ మాత్రలను వేశా రు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీం, గ్రామ కార్యదర్శి, తది తరులున్నారు.

తాంసి(తలమడుగు)లో

తాంసి(తలమడుగు), జూన్ 20 : తలమడుగు మండల కేంద్రంలోని రెండో అంగన్‌వాడీకేంద్రంలో డాక్టర్ హరీశ్ ఆధ్వ ర్యంలో పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమణ, పద్మ, ఆశాలు సృజన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, జూన్, 20 : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ శృతి రెడ్డి ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ విశారద, ఏఎన్ఎంలు సుచరిత, విజయ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌఠ(బీ)లో మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు

దిలావర్‌పూర్‌లో నివారణ మాత్రలను వేస్తున్న అధికారులు

జీపీ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా

గ్రామానికి వచ్చిన ట్యాంకర్ ద్వారా తాగునీరు తీసుకుంటున్న ఆదివాసీ గిరిజనులు

ఇంద్రవెల్లి, జూన్ 20 : మండలంలోని డోంగ ర్‌గాం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజను లకు గ్రామపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. గురువారం మండల అధికారులతోపాటు గ్రామపంచాయ తీ అధికారులు డోంగర్‌గాం గ్రామాన్ని సంద ర్శించి ఆదివాసీలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసు కున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ ఏర్పాటు చేసి భీంజితండా గ్రామం నుంచి తాగునీటిని తీసుకొచ్చి డోంగర్‌గాం ఆదివాసీలకు అందిస్తున్నారు. గ్రామానికి వచ్చిన నీటి ట్యాంకర్ వద్దకు ఆదివాసీ గిరిజ నులు బిందెలతో పరుగులు తీస్తున్నారు.

కలెక్టర్‌ను కలిసిన వీఆర్వోల సంఘం సభ్యులు

ఎదులాపురం, జూన్ 20 : రెవెన్యూ శాఖలో తీసు కోవాలని ఆదిలాబాద్ జిల్లా వీఆర్వోల సంఘం కలెక్టర్‌కు మెమో రండం అందజేశారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు వెంకటి, అసోసియేషన్ అధ్యక్షు డు వామన్‌రావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ అన సూ య, అహల్య, నారాయణ, వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్ రూరల్, జూన్ 20 : మండ లంలోని మెడంపల్లి గ్రామంలోని రెండు చేతుల పోచమ్మ ఆలయ నాలు గో వార్షికోత్సవం గురువారం గ్రామ స్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగా చేస్తున్న పలువురు

- యోగాకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆసక్తి
- సాధనతో శారీరక, మానసిక ప్రశాంతత
- నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

భైంసా, జూన్ 20 : ఉరుకుల పరుగుల జీవితం.. పని ఒత్తిడి. మారిన ఆహారపు అల వాట్లు, జీవన విధానంలో మార్పులు మని షిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ నేపథ్యం లో మనుషులు మానసిక, శారీరక రుగ్మతల బారిన పడుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయ డం ద్వారా విపరీత పరిణామాలకు దారితీసి న ఉదాంతాలు ఎన్నో ఉన్నాయి. కొన్నిసార్లు నేరాలు, ఆత్మహత్యలకు సైతం పురి గొల్పు తున్న దాఖలాలున్నాయి. ఆధునిక వైద్యం చూపని అనేక సమస్యలకు పరిష్కారం చూపే మహత్తు ప్రాచీన భారతీయ యోగాకు ఉన్నది. ఒకప్పుడు రుషులు, యోగులకు మాత్రమే పరిమితం కాగా ప్రస్తుతం మారు మూల పల్లెలకు విస్తరించింది. సనాతన భార తదేశంలో పుట్టిన శాస్త్రాల్లో యోగా ఒకటి. యోగా అనే పదం యూజ్ అనే సంస్కృత ధాతువు నుంచి వచ్చింది. యోగా అంటే అదృష్టం. కూడిక, మానసిక శుద్ధి, శారీరక ధారుడ్య, రోగ నిరోధక శక్తి పెంపునకు ఉప యోగపడుతుంది. అష్టాంగ యోగాను పతం జలి పొందుపరిచారు.

యోగాతో మానసిక ప్రశాంతత

యోగా మనలోనే బద్దకాన్ని తొలగిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుంది. ప్రతిరోజు యోగా చేస్తున్నా యోగాతో మానసి కంగా ప్రశాంతత కలుగుతుంది. ఆరోగ్యం, ఏకాగ్రత, మంచి వ్యక్తిత్వ నిర్మాణం, శాంతియుత స్వభావంతో ఉండగలుగుతాం.

- పోతన్న, యోగా గురువు

విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి

బోథ్, జూన్ 20 : మండలంలోని మర్లపల్లి సమీపంలోని నక్కల వాడ శివారు పొలాలకు విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ ఫార్మ ర్ ఈదురుగాలులకు నేలకొరిగాయి. ట్రాన్స్ ఫార్మర్ పరిధిలోని రైతులు నిఖి ల్, భీంరావ్, ప్రకాశ్, దత్తు, భూమన్నల మోటర్లకు సరఫరా నిలిచిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగి 25 రోజులైనా అధికా రులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్తంభం ఏర్పాటు చేసి సర ఫరాను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.



నేలకొరిగిన విద్యుత్ స్తంభం, ట్రాన్స్ ఫార్మర్‌ను చూపిస్తున్న రైతు

PUBLIC NOTICE

All the general public hereby informed that **Mohammed Rafi Uddin Quraishi S/o. Mohammed Muneer Uddin Quraishi, Occ:Business, R/o.H.No. 3-5-1/32/a, Madina colony- Bhainsa, Dist.Nirmal** intended to deposit his title deeds of the over the property of the open Plot No.197 in land pertains to Sy.Nos.133/ఈ , 133/ఋ & 133/ఋూ total admeasuring area 30'x40'=1200 Sq.feet=133.33 Sq.yards situated at Bhainsa, under limits of municipality Bhainsa, Dist.Nirmal, Telangana State which is bounded by East: Plot No.166, West: 25' wide road, North: Plot No. 194, South: Plot No.198, At Present **Mohammed Rafiuddin Quraishi S/o. Mohammed Muneer uddin Quraishi** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipu lated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate H.no1-3-458, Shastrinagar, South Nirmal Nirmal 504106, Cell: 9959298938

కలెక్టర్, జడ్జికి తేనేటి విందు

కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న డీఎస్పీ

నిర్మల్ అర్బన్, జూన్ 20 : నిర్మల్ జిల్లా పోలీసు క్యాంపు కార్యాలయంలో గురువారం కలెక్టర్, జడ్జికి ఎస్పీ తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులను లా అండ్ ఆర్డర్ శాంతి భద్ర తలపై పోలీస్ ఉన్నత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు సమర్థ వంతంగా ఉన్నారని రెవెన్యూ, జుడీషియల్ శాఖలు సమర్థ వంతంగా పని చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నా రు. కార్యక్రమంలో జడ్జీలు రాధిక, భవిష్య అజయ్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి, సీఐ ప్రవీణ్ తదితరులున్నారు.

ఆదాయ పరిమితిని పెంచాలి

నిర్మల్‌చైన్‌గేట్, జూన్ 20 : జూలైలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పూర్తి స్థాయి బడ్జెట్‌లో పన్నేతర ఆదాయ పరిమితిని ప్రస్తుతమున్న రూ. 2,50,000 నుంచి రూ. 8 00,000కు పెంచాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు కోరారు. గత దశాబ్ద కాలంగా ఈ పరి మితిలో మార్పు లేదని ఈ సారైనా పెంచాలని డిమాండ్ చేశారు. పరిమితి పెంపు లేకపోవడం వల్ల లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. దీని వల్ల ఉద్యోగులు, ప్రజల చేతుల్లో నగదు లేక కొనుగోలు శక్తి తగ్గి పోయింద న్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్ కసరత్తు ప్రారం భించిన సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మన రాష్ట్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఎంపీలను కలుస్తామని ఆయన పేర్కొ న్నారు. పాత పించన్, ఆదాయ పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు.

మిషన్ భగీరథ సర్వే పూర్తి చేయాలి

జైనథ్, జూన్ 20 : గడువులోగా మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పూర్తి చేయాలని డీఎల్పీవో ఫణీందర్ రావ్ సూచిం చారు. గురువారం మండలకేంద్రంలో సర్వేను పరిశీలిం చారు. ఆయన వెంట ఎంపీడీవో రవీంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శులు ముజిప్, మల్లేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, జూన్ 20 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఐకేపీ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజలింగు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబీకులు ఉన్నారు.

విద్యార్థులు వినియోగించుకోవాలి

కుంటాల, జూన్ 20 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూని యర్ కళాశాల మంజూరు చేయడంతో మండల మారు మూల ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని ఎంపీపీ గజ్జారాం అన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్య, స్కాలర్ షిప్ సౌకర్యం ఉంటుందని, పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రామా రావు పటేల్ సహకారంతో తోడ్పాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తుకారాం, జడ్పీ స్కూల్ ఇన్‌చార్జీ హెచ్ఎం చంద్రనాగకాంత్, ఉపాధ్యా యులు సగ్గం గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, నాయకులు పసుల నవీన్, వెంకట్ రావు, ఉన్నారు.

మండల స్థాయి పోటీలు

బోథ్, జూన్ 20 : తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్ కోసం మండలంలోని ఆయా పాఠశాలల్లో నాలుగో తరగతి విద్యార్థులకు మండలస్థాయిలో ఈ నెల 24న క్రీడల పోటీ లు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భూమారెడ్డి తెలిపారు. గురు వారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అన్ని యాజమాన్యాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమా వేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా రాకేశ్

బోథ్, జూన్ 20 : బోథ్‌లోని యూనియన్ బ్యాంక్ (ఆంధ్రా బ్యాంక్) మేనేజర్‌గా రాకేశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మేనేజర్‌గా పని చేస్తున్న విజయ్‌కుమార్ ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆళ్లగడ్డకు బదిలీపై వెళ్లారు. బోధన్ బ్యాంకులో పని చేస్తున్న రాకేశ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

మహర్ సంఘం కార్యవర్గం ఎన్నిక

బోథ్, జూన్ 20 : సోనాల గ్రామ మహర్ (ఇన్కర్) సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా భీంరావ్ పాటిల్, ప్రధాన కార్యదర్శిగా మునేశ్వర్ సోమన్న, ఉపాధ్యక్షులు యేరేకార్ వినీత్, కోశా ధికారిగా పాముల సునీల్, కార్యదర్శిగా అమృత్‌రావ్ పాటి ల్, సలహాదారులుగా యేరేకార్ యశ్వంత్ రావ్, పాటిల్ లక్ష్మణ్, భగత్ రవీందర్, నాగార్జున పాటిల్‌ను ఎన్ను కున్నారు. మహర్ కులానికి తహసీల్దార్ ద్వారానే క్యాస్ట్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరారు.

పనులు నాణ్యతతో చేయించాలి

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 20 : అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలల్లో మరమ్మతులు నాణ్యతతో చేయించాలని సిరికొండ ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావ్ పేర్కొన్నారు. సిరికొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంపై రివ్యూ నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఉపాధ్యా యులు సునీల్, సీఆర్పీ రవీందర్, కంప్యూటర్ ఆపరేటర్ మనోహర్, ఉపాధ్యాయులు జైతు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 20 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో నాలుగో తరగతి విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందేందుకు జిల్లా పరిషత్ ఇచ్చోడ పాఠశాలలో మండల స్థాయి ఎంపిక పోటీలు కన్వీనర్, ఎంఈవో ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ పీడీ పర్యవేక్షణలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీ రామేశ్వర్, ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న ప